# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శుక్రవారం 27
సెప్టెంబర్ 2024, పేజీలు 04


## కేంద్రీయ విద్యాలయ
# భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి,
సెప్టెంబర్ 26,సూర్య మేజంర్‌న్యూస్ :

కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో నిర్మిస్తున్న కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణ పనులను కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ జక్కుల ప్రసాద్తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంతో పాటు క్రీడా రంగాలలో ప్రోత్సహించడం జరుగుతుందని, జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొని విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. విద్యాలయంలో ప్రేరణ ఉత్సవ్, పుస్తకోపహార్, పర్యావరణ దినోత్సవం, అంతర్జాతీయ యోగా దినోత్సవం తదితర అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో కేంద్రీయ విద్యాలయం కొరకు స్వంత భవనం ఉండాలనే ఉద్దేశ్యంతో దాదాపు 26 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న విద్యాలయ భవన నిర్మాణ పనులను గుత్తేదారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిది

### - కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు

నిర్మల్ సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ 129 వ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని గుర్తు చేశారు. నాటి కాలంలోనే దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణా పోరాటాల చరిత్రలో ఒక గొప్ప అధ్యయనాన్ని లిఖించిందని తెలిపారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని, ఐలమ్మ లాంటి వీర వనితల చరిత్రను నేటి తరం ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, కుల సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





**ఆసిఫాబాద్ ప్రతినిధి 26 సెప్టెంబరు సూర్య మేజర్ న్యూస్**

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, రజక, వివిధ బి.సి. సంఘాల నాయకులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉద్యమించారని, ఇలాంటి మహనీయుల చరిత్రను భావితరాలకు అందించి వారి ఆశయాలకు అనుగుణంగా అందరూ సమిష్టిగా పనిచేయాలని అన్నారు. రజక కూలీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, జిల్లాలో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, జిల్లా అధికారులు, ఫ్యాక్స్ అధ్యక్షుడు అలీబిన్ అహ్మద్, జిల్లా రజక సంఘం అధ్యక్షులు కడతల మల్లయ్య, బి. సి. సంక్షేమ సంఘం నాయకులు రూప్ నార్ రమేష్, వైరగడే మారుతి, నాయకులు వేములవాడ గణపతి, బూషి సంతోష్, కడతల సాయి, సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్
## స్వరూపను సస్పెండ్ చేయాలి

బెల్లంపల్లి, సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:

గత కొని రోజులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో (బాలికలు) ప్రిన్సిపాల్ స్వరూప విద్యార్థుల పట్ల దురుసుగా పరుస పదజాలంతో, అసభ్య సంభాషణతో విద్యార్థులను మానసికంగా క్షోభకు గురి చేస్తున్నారు, బీసీ హాస్టల్‌లోకి వెళ్లి తమ కాలేజీలోకి ఎందుకు చేరడం లేదు,కో ఎడ్యుకేషన్ కాలేజీలో ఎందుకు చేరుతున్నారంటూ చెప్పరాని మాటలతో విద్యార్థినులను వేధింపులకు గురి చేస్తున్నారు. ఈ విషయం తెలిసిన విద్యార్థి సంఘాలు జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి అంజయ్య దృష్టికి తీసుకెళ్లగా నేడు కళాశాలలో విచారణ ప్రారంభించారు. విచారణ అనంతరం వారిపై చర్యలు తీసుకుంటామని డిఐఈఓ తెలిపారు. విద్యార్థి సంఘాలు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల అసభ్య పదజాలంతో దూషించిన ప్రిన్సిపాల్ స్వరూప ను వెంటనే విధుల నుంచి తొలగించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుమన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీపక్ కుమార్, ఏఐఎఫ్డిఎస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ సబ్బని రాజేంద్ర ప్రసాద్, ఏఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు ఆల్లి సాగర్ యాదవ్, పసులేటి వెంకటేష్ పాల్గొన్నారు.



# వీరనారి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల ప్రతినిధి,సెప్టెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, రజక సంఘాల నాయకులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ విముక్తి ఉద్యమంలో నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరు ఐలమ్మ చేరికతో అణగారిన వర్గాల అభ్యున్నతి, భూమి కోసం, భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంగా రూపుదాల్చిందని,వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికిదిశానిర్దేశం చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిపిందని, బడుగు బలహీన వర్గాల కోసం, దుక్కి దున్నే వాడిదే భూమి అనే నినాదంతో భూస్వాములకు, రజాకార్ల అఘాయిత్యాలకు, ఆగడాలకు ఎదురు నిలిచిందని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మవర్ధంతి, జయంతి సభలను ప్రభుత్వం అధికారికంగా చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు తంగల్లపెల్లి బాపు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు తంగల్లపెల్లి వెంకటేశం, సామాజిక న్యాయవేదిక జిల్లా కన్వీనర్ రంగు రాజేశం, వివిధ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్లను గుర్తించండి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,సెప్టెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక రీచ్లను గుర్తించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో మైనింగ్, జిల్లా పంచాయతీ అధికారి, ఇతర అధికారులతో ఇసుక రీచ్ నిర్వహణపై సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ల నిర్వహణ వర్షాల కారణంగా నిలుపుదల చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల అవసరాల మేరకు ఇసుక సరఫరా చేసేందుకు జిల్లాలో నూతన ఇసుక రీచ్లను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ప్రభుత్వానికి నివేదించి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనింగ్ ఎ.డి. జగన్మోహన్రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత

**ముధోల్,26సెప్టెంబర్,సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని ముధోల్ మండల కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, పతంగీ కిషన్లు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్లో నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వం డిగ్రీ కళాశాలను గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి పెండింగ్ లో ఉన్న కళాశాలలను వెం టనే ప్రారంభించాలని ఆదేశించడంతో ముధోల్ డిగ్రి కళాశాల ప్రారంభం కావటం సంతోషకమన్నారు. కళాశాల ప్రా రంభంకు కృషి చేసిన జిల్లా మంత్రి సీతక్క, మాజీ ఎమ్మెల్యేలు నారాయ ణరావు పటేల్ ,ముధోల్ మాజీ సర్పం చ్ వెంకటాపూర్ రాజేంధర్,విడిసి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు అజీజ్, నగేష్, గోవింద్ పటేల్, నజీమ్, హన్మండ్లు, తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లిలో లాన్ టెన్నిస్ పోటీలు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లిలో గురువారం రోజున (డబ్ల్యూ పి ఎస్ & జి ఎ) 91వ వార్షిక క్రీడా పోటీలలలో భాగంగా బెల్లంపల్లి పట్టణంలోని టి సి ఓ ఏ క్లబ్ లో లాన్ టెన్నిస్ డిపార్మెంటల్ క్రీడా పోటీలు జరిగాయి.



బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరిండేంట్ ఏఎన్ఎస్ రాధాకృష్ణ ముఖ్య అతిదిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ఉద్యోగ క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయిలో రాణించాలని అన్నారు. గతంలో కోల్ ఇండియా స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించారు. డిపార్ట్ మెంటల్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు నియర్ బై పోటీల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ కిరణ్, జనరల్ క్యాప్టెన్ చంద్రకుమార్, ఏఐటియుసి నాయకుడు శ్రీధర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారిగా శివచరణ్ కుమార్

**వాంకిడి సెప్టెంబర్ 26.సూర్య మేజర్ న్యూస్.**

మండల నూతన విద్యాధికారిగా ఇందాని పిహెచ్ఎం శివచరణ్ కుమార్ గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ ఎంఈవోగా పని చేసిన మనుకుమార్ ఇంద్రవెల్లీ మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా భాధ్యతలు స్వీకరించిన ఎంఈవోను మండలంలోని వివిద పాఠశాలల ప్రధానోపాద్యాయులు శాలువలతో సన్మానించారు.




### తెలంగాణ రాష్ట్రంలో

# మహిళల అభ్యున్నతి కోసం కమిషన్

## - మహిళా కమీషన్ ఛైర్పర్సన్ శ్రీమతి నేరెళ్ల శారద

**ఆదిలాబాదు,26సెప్టెంబర్,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్పర్సన్ నేరెళ్ళ శారద గురువారం అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, మహిళా కమిషన్ మెంబర్ ఈశ్వరీ బాయి, ఆడిషన్ ఎస్పీ సురేందర్లతో కలసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన పోషణ అభియాన్ పోషణ మాసం సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ చట్టాల పై ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని, ఎస్సీ,ఎస్టీ ఆక్ట్ ఇక్కడున్న వారిలో ఎంతమందికి అవగాహన ఉందని, అవసరమైతే సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.ముందుగా చట్టాల అమలు పై అధికారులకు అవగాహన ఉంటేనే ఇతరులకు చెప్పగలుగుతామని ఆన్నారు.ముఖ్యంగా ఇప్పుడున్న మహిళా కమిషన్ ఒక విజన్, ఎజెండాతో ముందుకు వెళుతుందని, అదిలాబాద్ జిల్లా మారుమూల ప్రాంతాల అభివృద్ధి కి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర, కేంద్రాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలు అందరికీ చేరువయ్యేలా ఆయా శాఖల సమన్వయంతో పనిచేయాలని , అవసరమైతే పోలీస్,లీగల్ సపోర్ట్ తీసుకోవాలని అన్నారు.మారుమూల గ్రామాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ, రెవెన్యు శాఖల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతీ విషయం పై వారికి క్షుణ్ణంగా తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా గ్రామాల్లో అవర్నేస్ తీసుకురావాలని కోరారు.గంజాయిని అరికట్టాలని,చట్టాల పై అవగాహన ఉంటే ఎలాంటి తప్పూ చేయరని, శిక్ష పడుతుందన్న భయం వారిలో ఉంటుంది కనుక తప్పనిసరిగా చట్టాల పై అవగాహన కల్పించాలని ఆన్నారు.ఈ సందర్భంగా నాలుగు జిల్లాల డిడబ్ల్యూఓలు., సిడిపిఓ.లు, వైద్యం, మెప్మా,తదితర శాఖల వారీగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనుల తీరును కమిషన్ ఛైర్పర్సన్ కు తెలియజేశారు.ఈ సందర్భంగా కమిషన్ ఛైర్పర్సన్ అధికారులందరూ ప్రాక్టికల్గా గ్రౌండింగ్ చేయాలని, ఎలాంటి కేసులు, న్యూట్రిషన్ ప్రాబ్లం, తదితర సమస్యలు రాకుండా గ్రామాల్లో పర్యవేక్షించి, అభివృద్ధికి తోడ్పాటునందించాలని ఆన్నారు.





### గిరిజన చట్టం 1/70, పేసా చట్టంపై

## ప్రతి అధికారి అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 26 సెప్టెంబరు సూర్య మేజర్ న్యూస్**

గిరిజన ప్రాంత చట్టాలు 1/70, పేసా చట్టంపై ప్రతి అధికారి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్



రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అన్ని మండలాల తహసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఏజెన్సీ గ్రామపంచాయతీల పంచాయితీ కార్యదర్శులకు 5వ షెడ్యూల్, గిరిజన ప్రాంత, ఏజెన్సీ చట్టాలు, దేశ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన చట్టాలపై గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. రాజ్యాంగం ప్రకారం గిరిజన ప్రాంతాలలో ఉన్న భూ చట్టాలు, పేసా చట్టాలను అందరూ రక్షించాలని, చట్టాల ఉల్లంఘన జరగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 5వ షెడ్యూల్ ప్రకారం గిరిజన ప్రాంతంలో రాజ్యాంగం గిరిజనుల కొరకు ఎన్నో చట్టాలు తీసుకురావడం జరిగిందని, గిరిజనుల సంక్షేమం, హక్కుల రక్షణ కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. గిరిజన చట్టాలలోని ప్రతి అంశంపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. హైదరాబాద్ నుండి వచ్చిన ప్రత్యేక అధికారి ఎం.ఎ. ఆదిల్ ఏజెన్సీ చట్టాలు, పేసా చట్టంలోని పలు అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, ఉట్నూర్ ఎస్.డి.సి.గంగాధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

### ..ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముధోల్, సెప్టెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్:**

వీరనారి చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకుని ఆమె ఆశయాలను కొనసాగించాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ పిలుపు నిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పి ఎందరికో ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు భీమన్న, విట్టల్,బిజెపి మండల అధ్యక్షుడు కోరిపోతన్న,హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు రోల్ల రమేష్,గౌరవ అధ్యక్షుడు ధర్మపురి సుదర్శన్, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు తాటేవర్ రమేష్, జీవన్,మాజీ జడ్పీటీసీ లక్ష్మి నర్సాగౌడ్, వసంత రమేష్,మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్, లక్ష్మి నారాయణ,పోతన్న యాదవ్, మాజీ సర్పంచ్ అనిల్ ,విడి సి అధ్యక్షులు నారాయణ,నాయకులు సతీష్ రేడ్డి,మోహన్ యాదవ్, బతినోళ్ల సాయినాథ్,ధర్మపురి శ్రీనివాస్,సంతోష్,రజక సంఘ సభ్యులు మహేష్, కోట్ల బాలాజీ,శ్యామ్, జలన్న, రమేష్, బాలాజీ, నర్సయ్య, సైదన్న, గంగాధర్, గ్రామస్తులు రజక సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**తలమడుగు సెప్టెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్:**

తలమడుగు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో గురువారం ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు.నాడు చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత అని సంఘం నాయకులు అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి. 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా



తెలిపారుఆంధ్ర మహాసభ తో పాటు భారత కమ్యూనిస్ట్ పార్టీలో చేరారు. ఆమె నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా చురుకుగా పనిచేశారు మరియు నిజాంకు సహకరించిన భూస్వామ్య భూస్వాములకు వ్యతిరేకంగా కార్యకలాపాలకు ఆమె ఇల్లు కేంద్రంగా ఉండి పోరాటం సాగించారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్ రావు, మాజీ ఎంపీటీసీ ఏలుగు చంటి జిల్లా సిఐటియు నాయకులు లింగాల చిన్నన్న సంఘం సభ్యులు లింగన్న ఆశన్న శివన్న గ్రామస్తులు చంటి వసిం నరేందర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**ఆదిలాబాదులో...**

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రి ఎదుట గల చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆదిలాబాద్ పార్లమెంటు నాయకురాలు ఆత్రం సుగుణక్క బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే



గజేందర్‌తో కలిసి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఐలమ్మ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన ఆమె తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శమని వారి ఆశయసాధనకు ప్రతీ ఒక్కరం కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యువజన జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గుడిపెల్లి నాగేష్, ఎస్టీ సెల్ చైర్మన్ సేద్మకి ఆనంద్ రావు,మావల మండల్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, సురేష్, నలిమేల నవీన్ రెడ్డి, రహీం ఖాన్నా రాజు గౌతమ్,కృష్ణ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ గ్రామాన

## బీజేపీజెండా ఎగరేయడమేలక్ష్యం

### - బీజేపీమండలదళిత మోర్చా అధ్యక్షుడు జునుగురిమహేష్

**గుడిహత్నూర్,సెప్టెంబర్,26,సూర్య మేజర్ న్యూస్**

గ్రామ గ్రామాన బీజేపీ జెండా ఎగరేయడమే లక్ష్యం అని బీజేపీ మండల దళిత మోర్చా అధ్యక్షుడు జునుగురి మహేష్ అన్నారు గురువారం మండలంలోని శంభుగూడ, టాకిగూడ, గ్రామాల్లో బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ





చేస్తున్న అభివృద్ధి ఆకర్షితులై బీజేపీ పార్టీలో స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వ నమోదు చేసుకుంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కేంద్రేశివ,ప్రధాన కార్యదర్శి బొడిపె జగన్ బూత్ అధ్యక్షులు మాధవ్ బీజేపీ నాయకులువాగ్మారే శైలేందర్, ఉత్తం,మాజీ సర్పంచ్ శంభు గ్రామస్తులు భరత్ పటేల్, సురేష్, దత్త, శ్రీనివాస్,శివాజీ,నివర్తి,సేద్మకిభీంరావ్,బిజెపి కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీలో మహాజన సభ

**తలమడుగు సెప్టెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్:**

తలమడుగు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గురువారం తలమడుగు ప్రాథమిక వ్యవసాయ సంఘం ఛైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాజన సభ సంఘం సభ్యులు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లాభ నష్టాలను, లెక్కల వివరాల గురించి చర్చించారు వివరించారు అంత రైతులకు ఉన్న సమస్యలు తమకు తెలిపాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ మోతి శ్రీనివాస్ తో పాటు సహకార సంఘం సభ్యులు రైతులు, తదితరులు ఉన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**వాంకిడి సెప్టెంబర్ 26.సూర్య మేజర్ న్యూస్.**

మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ చంద్రయ్య మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం విరోచితంగా పోరాటం చేసి, అగ్రవర్ణాలపై ఆధిపత్యం చేసి మహిళలను చైతన్య పరిచిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కోనియాడారు. కార్యక్రమాల్లో ఎంపిడివో కార్యాలయ సిబ్బంది. కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## బిట్ కాయిన్/క్రిప్టో కరెన్సీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ లో ప్రమేయం ఉన్న వారి అరెస్టు
### -ఇద్దరు ఉపాధ్యాయులు సస్పెన్షన్

**నిర్మల్ సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో సంచలనం సృష్టించిన బిట్ కాయిన్/ క్రిప్టో కరెన్సీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ లో పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసామని జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఏ. రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బిట్ కాయిన్/క్రిప్టో కరెన్సీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ లో



ప్రమేయం ఉండి, నిన్న పోలీసులు అరెస్టు చేసి,రిమాండ్‌కు తరలించిన ఇద్దరు ఉపాధ్యాయులు దాసరి రమేష్, ఎస్జీటీ, ఎంపీ వీ ఎస్ కన్నాపూర్, కడెం మండలం మరియు కీరం వెంకటేష్ గౌడ్, ఎస్జిటి, ఎంపీపీఎస్ దౌజి నాయక్ తండా, కుబీర్ మండలం నకు చెందిన ఉపాధ్యాయులిద్దరినీ, పోలీసు వారి రిమాండ్ నివేదిక ఆధారంగా సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు ఎవరు కూడా ఇలాంటి వ్యవహారాల జోలికి వెళ్లరాదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## భైంసాలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**భైంసా టౌన్,సెప్టెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని విశ్రాంతి భవనం ముందర రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి జెండా ఆవిష్కరణ చేసి,జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఐలమ్మ పేరిట హైదారాబాద్ లోని కోఠి మహిళ కాలేజ్ కు ఐలమ్మ పేరు ప్రకటించడంతో పాటు,మహిళ కమిషన్ సభ్యులుగా ఐలమ్మ ముని మనవరాలు శ్వేతను నియమించడం హర్షణీయం అని కొనియాడారు. అలాగే రజకుల చిరకాల వాంఛ ఎస్సి జాబితాలో చేర్చాలనే అంశం పై వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఆయన కోరారు. అనంతరం పలువురు రాజకీయ పార్టీల నాయకులు ఐలమ్మ గొప్పతనం చరిత్రను గుర్తు చేస్తూ పొగిడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్,కౌన్సిలర్ దిలీప్,పాంగ్ర మాజీ సర్పంచ్ పోశెట్టి యశ్వంత్ బన్సోడే, బిఆర్ఎస్ నాయకులు విలాస్ గాదేవార్,ఉమ్మెడ్ గంగాధర్,అశోక్, రాజేశ్వర్,సుధాకర్,ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం నాయకులు ఆంజాద్,రజకులు భూమన్న,శ్రీనివాస్, సాయినాథ్,భోజా రెడ్డి ఆటో యునియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత,ఉద్యానవన పంటల సాగుపై అవగాహన

**వాంకిడి సెప్టెంబర్ 26.సూర్య మేజర్ న్యూస్.**

మండల కేంద్రంలోని రైతు వేధికలో గురువారం గిరిజన ఉప ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సమీకృత పంటన నిర్వహణ, మామిడి మరియు ఇతర ఉద్యానవన పంటల సాగుపై కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త స్రవంతి రైతులకు అవగాహన కల్పించారు. కూరగాయలు పండించే విధానంలో మార్పులు చేపట్టాలని. పంట మొత్తం ఒకే సారి వేయకుండా విడతల వారిగా వారం రోజుల అంతరము ఇస్తూ వేయాలని సూచించారు. కూరగాయల పంటలకు సోకే ముడత, కాయ తొలుచు పురుగు నివారణ చర్యలు వివరించారు. రసాయనాలు పిచికారి చేసే సమయంలో మందు మార్చినప్పుడు పంపు డబ్బాను శుభ్రం చేసుకోవాలని, మోతాదుకు మించకుండా ఖచ్చితమైన డోసుతో పిచికారి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో గోపికాంత్, ఏఈవోలు రాజేశ్వర్. శంకర్, తాండవ కృష్ణ, మానస, పరిమళ, వెంకటేష్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.




### మాజీ మున్సిపల్ చైర్మన్
## అప్పాల గణేష్ పుట్టిన రోజువేడుకలు




**నిర్మల్ సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ పుట్టిన రోజు వేడుకను పురస్కరించుకొని అభిమానులు, శ్రేయోభిలాషులు, శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పలువురు రక్తదానం చేసారు. తర్వాత వృద్ధాశ్రమంలో పండ్ల పంపిని చేసిన అభిమానులు.

### మైనారిటీ గురుకుల పాఠశాలలో
## ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

**భైంసా టౌన్,సెప్టెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్బిఐ కౌన్సిలర్ పి.రాజేందర్ పాఠశాల విద్యార్థులకు బ్యాంకు ద్వారా పొందే వివిధ రకాల ఇన్సూరెన్స్ పథకాలను వివరించారు. అంతేకాకుండా తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభాలను పొందడం,సైబర్ క్రైమ్ ల ద్వారా మన ఖాతాల నుండి డబ్బులు ఏ విధంగా డబ్బులు మాయం చేస్తున్నారో వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ఏ జబ్బర్ మాట్లాడుతూ నేడు సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గంధం సాయినాథ్, కోఆర్డినేటర్ మినహాజ్,పాఠశాల ఉపాధ్యాయులు షహనాజ్,రజాక్, సలావుద్దీన్,విఠల్,పాఠశాల నర్సింగ్ ఆఫీసర్ చాతరాజు దీప్తి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.



## వయోవృద్ధుల సంక్షేమానికి చర్యలు
### - వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని డవ్ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన అధనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

వయోవృద్ధుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. గురువారం



వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని డవ్ వృద్ధాశ్రమాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లను పంపిణీ చేసి, వారి ఆరోగ్య సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వయోవృద్ధుల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి అక్టోబర్ ఒకటవ తేదీన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ సిబ్బంది అజస్ అహ్మద్, విజయగౌరి, మూర్తి, మురళి, మధుసూధన్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకై ర్యాలీ

**భైంసా టౌన్,సెప్టెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**

బైంసా పట్టణంలోని విద్యా భారతి జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం విద్యార్థులతో భగత్ సింగ్ చౌరస్తా నుండి మున్సిపాలిటీ ఆఫీస్ కూడలి వరకు, అక్కడినుండి పనిచేసే చౌక్ చౌరస్తా నుండి టౌన్ పోలీస్ స్టేషన్ ముందర నుండి టిప్పు సుల్తాన్ చౌరస్తా అక్కడి నుండి బస్టాండ్ వరకు,అక్కడి నుండి ఆర్ అండ్ బి చౌరస్తా నుండి కమల థియేటర్ వరకు మాదకద్రవ్యాల నిర్మూలనకై ర్యాలీ నిర్వహించడం జరిగింది. మత్తు యువతను చిత్తు చేస్తుందని, ప్రపంచాన్ని వణికిస్తున్న మాదకద్రవ్యాలను నిర్మూలించాలని, గంజాయి సిగరెట్ బిడి,తంబాకు,గుట్కా వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా డైరెక్టర్ దత్తు సింగ్, ముధోల్ నియోజకవర్గ డైరెక్టర్ డాక్టర్ సాప పండరి, ముధోల్ నియోజకవర్గ వైస్ చైర్మన్ పెంటాజి,భైంసా మండల చైర్మన్ వినాయక్ మరియు కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపల్ మోహన్,అధ్యాపకులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులకు కళాశాల యజమాన్యం శాలువాలతో సన్మానించారు.

